క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో టెకీ మృతి

నోయిడా, జనవరి 10: ఇటీవలి కాలంలో యువకులు కూడా గుండె పోటుతో మరణిస్తున్న ఘటనలు పెరు గుతున్నాయి. తాజాగా నోయిడాలో 35 ఏండ్ల సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో కుప్పకూలి మరణించాడు. ఉత్తరాఖండ్‌కు చెందిన వికాస్ నేగి నోయిడాలో ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. శని వారం జరిగిన మ్యాచ్‌లో నాన్ స్ట్రయి కర్ ఎండ్‌లో ఉన్న ఆయన పరుగు కోసం వెళ్తూ పిచ్‌పైనే కుప్పకూలాడు. వెంటనే అతని మిత్రులు ప్రాథమిక చికిత్స చేసి దవాఖానకి తరలించారు. అప్పటికే అతను మరణించినట్టు డాక్టర్లు ప్రకటించారు. గుండెపోటు కారణంగా అతను మృతి చెంది ఉండ వచ్చునని తెలిపారు. క్రికెట్ అంటే నేగికి ఎంతో ఇష్టమని, తరచూ ఫ్రెండ్లీ మ్యాచ్‌లు ఆడేవారమని, మ్యాచ్ ముందు వరకు అతనికి ఎలాంటి అనారోగ్య లక్షణాలు కన్పించలేదని మిత్రులు కన్నీరు పెట్టుకున్నారు.

జమిలి ఎన్నికలపై 5 వేల సూచనలు

న్యూఢిల్లీ: దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలిం చేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీకి బుధవారం నాటికి ప్రజల నుంచి 5 వేల సూచనలు అందాయి. దేశంలో జమిలి ఎన్నికల విధానం అమలుకు ప్రస్తుతం అమలవుతున్న చట్టపరమైన పరిపాలనా విధానంలో చేపట్టాల్సిన మార్పులు, చేర్పులపై సలహాలు, సూచనలు ఈ నెల 15లోగా ఇవ్వా లంటూ గత వారం కోవింద్ కమిటీ చేసిన విజ్ఞప్తిపై ఇప్పటివరకు 5 వేల ఈ-మెయిల్స్ వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఇప్పటికే రెండు సార్లు సమావేశమైన కమిటీ ఆరు జాతీయ, 33 రాష్ట్ర రాజకీయ పార్టీలతో పాటు, ఏడు గుర్తింపు లేని పార్టీల నుంచి అభి ప్రాయాలను కోరింది.

వరి అంటువ్యాధులపై సీసీఎంబీ పరిశోధనలు

- బ్యాక్టీరియా ఎంజైమ్‌ల ప్రభావంపై అంచనా

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 10 (నమస్తే తెలంగాణ): వరి పంటకు సోకే అంటువ్యాధులపై సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలి క్యులర్ బయాలజీ(సీసీఎంబీ) లోతైన పరిశోధనలు చేస్తున్నది. బ్యాక్టీ రియా కారణంగా వరి పంటలో కలు గుతున్న మార్పులను పరిశోధకులు తేల్చనున్నారు. బ్యాక్టీరియాల ద్వారా వచ్చే అంటువ్యాధులకు మ్యుటేషన్లు కారణంగా చెబుతున్నారు. దీంతో పంటల దిగుబడి కూడా ప్రభావితం అవుతుండగా తాజా పరిశోధనలు కీలకంగా కానున్నాయి. గ్జింతో మోనస్ ఓరైజేయే అనే మ్యుటేషన్ బ్యాక్టీరియల్ బ్లైంట్ వ్యాధిని కలిగి స్తుందని తేల్చారు.

370 రద్దు తీర్పుపై రివ్యూ పిటిషన్లు

న్యూఢిల్లీ: ఆర్టికల్ 370పై ఇచ్చిన తీర్పుపై పునర్విచారణ చేయాలంటూ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్లు దాఖ లయ్యాయి. 370 అధికరణను రద్దు చేస్తూ 2019లో కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. దీన్ని సమీక్షించా లని జమ్ముకశ్మీర్ పీపుల్స్ మూమెంట్ అధ్యక్షుడు హస్నేన్, జమ్ముకశ్మీర్ అవామీ నేషనల్ కాన్ఫరెన్స్ అధ్య క్షుడు ముజఫర్ షా, సీపీఎం నేత తరి గామి, న్యాయవాది ముజఫర్ ఇక్బాల్ పిటిషన్లు దాఖలు చేశారు.

షిండేదే శివసేన

ఎమ్మెల్యేలపై ఠాక్రే, షిండే వర్గాల అనర్హత పిటిషన్ల తిరస్కరణ

పార్టీ నుంచి ఎవరినీ తొలగించే అధికారం శివసేన చీఫ్‌కు లేదు

1999 పార్టీ రాజ్యాంగమే ఫైనల్.. మహారాష్ట్ర స్పీకర్ నర్వేకర్ వెల్లడి

ప్రజాస్వామ్య హత్య అన్న ఉద్ధవ్ ఠాక్రే.. సుప్రీంకోర్టుకు వెళ్తామని వెల్లడి

ముంబై, జనవరి 10: మహారాష్ట్రలో గత రెండేండ్లుగా కొనసాగుతున్న 'శివసేన వర్సెస్ శివసేన' రాజకీయ ప్రతిష్ఠంభనపై అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్ కీలక నిర్ణయం తీసు కొన్నారు. రాష్ట్ర మాజీ సీఎం, శివసేన(యూ బీటీ) నేత ఉద్ధవ్ ఠాక్రేకు గట్టి షాక్ ఇస్తూ.. సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గమే అసలైన శివసేన అని బుధవారం ప్రకటించారు. 2022, జూన్‌లో శివసేనలో రెండు వర్గాలు ఏర్పడిన సమయంలో పార్టీకి చెందిన 54 మంది ఎమ్మె ల్యేల్లో మెజార్టీ సభ్యులు 37 మంది షిండే వర్గంలోనే ఉన్నారని స్పీకర్ పేర్కొన్నారు. 2024, జనవరి 10లోగా అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ నర్వేకర్ తన నిర్ణయాన్ని డెడ్ లైన్ చివరి రోజున వెల్లడించారు. పార్టీకి చెందిన ఎమ్మెల్యేలపై అటు ఉద్ధవ్ వర్గం, ఇటు షిండే వర్గం ఒకరిపై ఒకరు ఇచ్చిన అనర్హత పిటిషన్లను తిరస్కరించిన ఆయన.. శివసేన ప్రముఖ్‌కు(అధ్యక్షుడు) పార్టీ నుంచి ఎవరినీ తొలగించే అవకాశం లేదని, ఎన్నికల కమిష న్‌కు 1999లో శివసేన సమర్పించిన ఆ పార్టీ రాజ్యాంగమే చెల్లుబాటు అవుతుందని స్పష్టం చేశారు. 2018లో సవరించిన రాజ్యాంగాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్న ఠాక్రే వర్గం వాదనను స్పీకర్ తిరస్కరించారు. 1999 పార్టీ రాజ్యాంగం రాష్ట్రీయ కార్యకారిణి(నేషనల్ ఎగ్జిక్యూటివ్)ను సుప్రీంగా పేర్కొన్నదని తెలి పారు. శివసేన(యూబీటీ) నేత సునీల్ ప్రభు విప్ పదవి 2022, జూన్ 21 నుంచి పోయిన ట్టేనని, అప్పటి నుంచి షిండే గ్రూపునకు చెందిన భరత్ గొగావాలే అధికారిక విప్‌గా అయ్యారని స్పీకర్ నర్వేకర్ తెలిపారు. ఎమ్మె ల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ వచ్చిన అన్ని పిటిషన్లను తిరస్కరిస్తున్నానని పేర్కొన్నారు. సీఎం షిండేతో సహా ఆయన వర్గం 16 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఠాక్రే వర్గం పిటిషన్ వేసింది.

షిండే మద్దతుదారుల సంబురాలు

స్పీకర్ నిర్ణయం నేపథ్యంలో సీఎం షిండే మద్దతుదారులు టపాసులు పేల్చి సంబురాలు చేసుకొన్నారు. మరోవైపు స్పీకర్ నిర్ణయాన్ని ఉద్ధవ్ ఠాక్రే తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది ప్రజాస్వామ్య హత్య అని, స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని, స్పీకర్‌పై కోర్టు ఉల్లంఘన పిటిషన్ వేసే అంశాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఎన్నిక లకు ముందే తీర్పునివ్వాలని న్యాయస్థానాన్ని కోరుతామన్నారు. పార్టీ విప్‌గా సునీల్ ప్రభు, గ్రూప్ నేతగా అజయ్ చౌదరి అధికారాన్ని కోర్టు ఆమోదించిందని పేర్కొన్నారు. అనర్హత పిటిషన్ల విషయంలో స్పీకర్ నర్వేకర్ సుప్రీం కోర్టు మార్గదర్శకాలను పట్టించుకోలేదని ఆరో పించారు. పార్టీ ఫిరాయింపుల చట్టం కింద అనర్హత వేటు అంశం అసలు విషయమని, అయితే రెండు వర్గాలకు చెందిన ఏ ఎమ్మె ల్యేను కూడా స్పీకర్ అనర్హుడిగా ప్రకటించక పోవడంపై ఠాక్రే అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఇది మరాఠాలకు బ్లాక్ డే

స్పీకర్ ఆర్డర్‌ను కుట్రగా శివసేన(యూ బీటీ) నేత సంజయ్ రౌత్ అభివర్ణించారు. ఇది మరాఠాలకు బ్లాక్ డే అని పేర్కొన్నారు. 'ఢిల్లీ' దయతో నర్వేకర్ స్పీకర్ అయ్యారని, అక్కడి నుంచి వచ్చిన ఆర్డర్‌ను ఆయన పాటిస్తున్నా రని, దీన్ని తాము ఆమోదించమని అన్నారు. బాలాసాహెబ్ ఠాక్రేకు చెందిన శివసేనను అంతం చేయడం బీజేపీ కల అని, అయితే అది సాధ్యం కాదని పేర్కొన్నారు. బాలాసా హెబ్ శివసేనను దొంగలకు అప్పగించే అధి కారం ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. సంబు రాలు చేసుకొంటున్న నేతల ముగింపు ఇటలీ నియంత ముస్సోలిని లాగే ఉంటుందని, ప్రజలు వారిని క్షమించబోరని రౌత్ అన్నారు. కాంగ్రెస్ నేత అశోక్ చవాన్ స్పందిస్తూ ఉద్ధవ్ ఠాక్రేకు మహారాష్ట్ర సానుభూతి ఉంటుంద న్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు జరుగుతున్న పోరాటమన్నారు.

నంబర్లే ముఖ్యం: షిండే

స్పీకర్ నిర్ణయంపై సీఎం ఏక్‌నాథ్ షిండే స్పందించారు. ప్రజాస్వామ్యంలో 'నంబర్లు' ముఖ్యమని అన్నారు. తన నేతృత్వంలోని శివసేనకు ఉద్ధవ్ వర్గం కంటే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్నా రని పేర్కొన్నారు. పార్టీ చీఫ్ వ్యక్తిగత అభి ప్రాయం మొత్తం పార్టీ అభిప్రాయం కాబోదని చెప్పారు. శివసేన పార్టీ పేరు, ఎన్నికల గుర్తును తమకు కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన కుటుంబ సభ్యులు వీరే..

కర్ణాటక అసెంబ్లీ ఎదుట కుటుంబం ఆత్మహత్యాయత్నం

- ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొనే యత్నం
- అడ్డుకొన్న పోలీసులు
- బ్యాంకు అధికారులు ఇల్లు వేలం వేస్తుండటంపై మనస్తాపం

బెంగళూరు, జనవరి 10: కర్ణాటక అసెంబ్లీ ఎదుట బుధవారం ఒకే కుటుంబా నికి చెందిన ఎనిమిది మంది ఆత్మహత్యా యత్నం చేశారు. ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకునేందుకు ప్రయత్నించగా, అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకు న్నారు. వారిని అదుపులోకి తీసుకొని అక్కడి నుంచి తరలించారు. రుణ బకాయి రికవరీ చేసేందుకు తమ ఇంటిని బ్యాంకు అధికా రులు వేలం వేయడానికి సిద్ధమవడంతో మనస్తాపం చెందిన వీరంతా ఆత్మహత్యకు యత్నించారు. 2016లో బెంగళూరు సిటీ కో ఆపరేటివ్ బ్యాంకు నుంచి ఈ కుటుంబం రూ.50 లక్షలు అప్పుగా తీసుకున్నది. రూ.95 లక్షల వరకు తిరిగి చెల్లించింది. వడ్డీ సహా ఇతరాలు ఇంకా చెల్లించాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో ఆ కుటుంబం ఉంటున్న ఇంటిని బ్యాంకు అధికారులు వేలం వేయ నుండటంతో మనస్తాపానికి గురైన కుటుంబం ఆత్మహత్యకు యత్నించింది. మైనార్టీ కుటుంబం విధాన్ సౌధ ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం దేశవ్యా ప్తంగా సంచలనంగా మారింది.

బిల్కిస్ దోషుల్లో 9మంది మిస్సింగ్

- కానిస్టేబుల్స్‌ను కాపలాగా ఉంచినా.. ఇండ్లకు తాళాలు వేసి పరార్!

అజ్ఞాతంలోకి వెళ్లారని చెప్పలేం : దాహోద్ జిల్లా ఎస్పీ

దోషులంతా అజ్ఞాతంలోకి వెళ్లినట్టు భావించలేమని దాహోద్ జిల్లా ఎస్పీ అన్నారు. కొందరు బంధువుల ఇండ్లకు వెళ్లినట్టు తెలిసిందన్నారు. తమకు సుప్రీంకోర్టు తీర్పు కాపీ అందలేదన్నారు. ఈ కేసులో దోషులంతా దాహోద్ జిల్లాలోని రాంధిక్‌పుర్, సింగ్వాద్ గ్రామాలకు చెందినవారు. గోద్రా అల్లర్ల నాటి వరకు బిల్కిస్ బానో కుటుంబం రాంధిక్ పుర్‌లో నివసించేది. 2002 గుజరాత్ మత ఘర్షణల్లో దుండగులు బిల్కిస్ బానోపై సామూహిక లైంగికదాడి, కుటుంబ సభ్యులపై హత్యాకాండకు పాల్పడ్డారు. ఈ కేసులో జీవిత ఖైదు పడిన దోషులకు 2022లో గుజరాత్ ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించింది.

గాంధీనగర్, జనవరి 10: బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన కొద్ది గంటల్లోనే.. 9 మంది దోషులు కనిపిం చకుండా పోయారని జాతీయ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. గత ఆదివారం వరకు వీరంతా ఊళ్లోనే కన్పించారని, దోషులంతా లొంగిపోవాలని కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత ఇండ్లకు తాళాలు వేసి వెళ్లిపోయినట్టు స్థాని కులు చెబుతున్నారు. ఈనెల 8న కోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో ప్రతి దోషి ఇంటివద్ద పోలీస్ కానిస్టేబుల్‌ను కాపలాగా ఉంచినప్పటికీ, దోషులు కనిపించకుండా పోవటం అనుమానాలకు తావిస్తున్నది. 11మంది దోషుల్లో 9 మంది అజ్ఞాతంలోకి వెళ్లటం సంచలనం రేపుతు న్నది. వారం క్రితమే తమ కుమారుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడని దోషుల్లో ఒకడైన గోవింద్ నాయ్ తండ్రి మీడియాకు తెలిపారు. దోషుల్లో మరొకడు రాధేశ్యామ్ గత 15 నెల లుగా ఇంటికి రావటం లేదని అతడి తండ్రి భగవాన్ దాస్ చెప్పారు. కానీ.. స్థానికులు మాత్రం ఈ మాటల్ని తోసిపుచ్చారు. గోవిం ద్‌నాయ్, రాధేశ్యామ్ ఇద్దరూ జనవరి 7 వరకు ఊళ్లోనే ఉన్నారని చెప్పారు.

ఎక్కువ మందిని కనండి.. మోదీ ఇళ్లు కట్టిస్తారు

- రాజస్థాన్ మంత్రి బాబూలాల్

జైపూర్, జనవరి 10: ఎక్కువ మంది పిల్లల్ని కనాలని రాజస్థాన్ బీజేపీ మంత్రి బాబూలాల్ ఖరాడీ ప్రజలకు పిలుపుని చ్చారు. వారికి ఎలాంటి ఇబ్బంది ఉండదని, వారికోసం ప్రధాని మోదీ ఇళ్లు కట్టిచ్చి ఇస్తా రని చెప్పారు. 'ప్రజలెవ్వరూ ఆకలితో, ఇల్లు లేకుండా ఉండరాదని ప్రధాని కోరుకుంటు న్నారు. మీరు ఎక్కువ మంది పిల్లల్ని కనండి. ప్రధాని వారికి ఇళ్లు కట్టించి ఇస్తారు. ఇంక మీకు సమస్యేం ఉంటుంది?' అని ఉదయ్ పూర్‌లో జరిగిన బహిరంగ సభలో మంత్రి పేర్కొన్నారు. మంత్రి వ్యాఖ్యలకు సభికులు పడిపడి నవ్వగా, వేదికపై ఆసీనులైన ముఖ్య మంత్రి భజన్‌లాల్ శర్మ, ఇతర నేతలు ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు.

పింఛన్ కోసం 2 కిలోమీటర్లు దేకుతూ

- కర్ణాటకలో వృద్ధురాలి అగచాట్లు

బెంగళూరు, జనవరి 10: రెండు నెల లుగా పింఛన్ డబ్బులు రాక ఆందోళన చెందిన ఓ వృద్ధురాలు.. 2 కిలోమీటర్ల పాటు దేకుతూ పోస్టాఫీస్‌కు వెళ్లాల్సి వచ్చింది. దీంతో ఆ వృద్ధురాలి కాళ్లకు గాయాలయ్యాయి. కర్ణాటకలోని దావణ గెరె జిల్లాలో జరిగిన ఈ ఘటన.. అందర్నీ కలిచివేసింది. విషయం తెలుసు కున్న అధికారులు వృద్ధురాలిని హరిహర దవాఖానలో చేర్పించి వైద్యం అందిం చారు. జిల్లాలోని నందితవెరె గ్రామానికి చెందిన గిరిజమ్మకి గత రెండు నెలలుగా వృద్ధాప్య పింఛన్ అందట్లేదు. దీనిపై వృద్ధురాలు కునెబెలకెరె పోస్ట్‌మ్యాన్‌ను అడగగా, అతడు గిరిజమ్మకు దురుసుగా సమాధానమిచ్చాడు. తాను బతికేందుకు జీవనాధారమైన పెన్షన్ డబ్బుల కోసం తన గ్రామం నుంచి కునెబెలకెరె పోస్టాఫీ స్‌కు మంగళవారం ఉదయం8 గంటలకు బయలుదేరి సాయంత్రం 4 గంటలకు చేరుకుంది. 'ఆటోలో వెళ్లేందుకు డబ్బులు లేక మెల్ల మెల్లగా దేకుతూ పోస్టాఫీస్‌కు చేరుకున్నా. నాకు పిల్లలు లేరు. నేను ఒంటరిగా జీవిస్తున్నా' అని వృద్ధురాలు తెలిపింది. ఘటనకు సంబం ధించిన వీడియో రెవెన్యూ అధికారికి చేరిందని, ఆమె పింఛన్ సమస్య పరిష్క రిస్తామని ఆశా వర్కర్ తెలిపారు.

అయోధ్యకు మేం రాం

- ఆహ్వానాన్ని తిరస్కరించిన కాంగ్రెస్
- రాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి సోనియా, మల్లికార్జున ఖర్గే హాజరు కాబోరని వెల్లడి
- అది బీజేపీ, ఆరెస్సెస్ పొలిటికల్ ప్రాజెక్టని విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 10: అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమా నికి హాజరు కావడం లేదని కాంగ్రెస్ ప్రకటిం చింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత సోనియా గాంధీ, లోక్‌సభా పక్ష నేత అధిర్ రంజన్ చౌదరి ఈ నెల 22న జరిగే ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి వెళ్లకూడ దని నిర్ణయం తీసుకొన్నారని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ బుధవారం ప్రకటించారు. ఎన్నికల లబ్ధి కోసం బీజేపీ, ఆరెస్సెస్‌లు రామ మందిర ప్రారంభోత్స వాన్ని ఒక 'పొలిటకల్ ప్రాజెక్టు'గా మార్చా యని విమర్శించారు. ఇంకా నిర్మాణం పూర్తి కాని ఆలయాన్ని ప్రారంభించడం వెనుక ఉద్దేశాన్ని ఆయన ఓ ప్రకటనలో ప్రశ్నిం చారు. మన దేశంలో రాముడిని కోట్లాది మంది పూజిస్తారని, మతం అనేది ఒక వ్యక్తి గత అంశమని జైరాం రమేశ్ అన్నారు. *2019*లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు కట్టు బడి, కోట్లాది మంది రామ భక్తుల మనోభా వాలను గౌరవిస్తూ అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమ ఆహ్వానాన్ని ఖర్గే, సోనియా, అధిర్‌లు మర్యాదపూర్వకంగా తిరస్కరించారని ఆయన తెలిపారు.

మేం మాత్రం వెళ్తాం..

కాంగ్రెస్ అగ్రనేతలు తీసుకొన్న నిర్ణయా నికి విరుద్ధంగా ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు తాము అయోధ్యకు వెళ్తామని ప్రక టనలు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమా నికి తాను హాజరవుతానని హిమాచల్‌ప్ర దేశ్ మంత్రి, కాంగ్రెస్ నేత విక్రమాదిత్య సింగ్ సోమవారం ప్రకటించారు. తనకు ఆహ్వానం పంపినందుకు ఆరెస్సెస్, వీహెచ్ పీలకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. మరో వైపు యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్, రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జి అవినాశ్ పాండే, దాదాపు *100* మంది ఇతర పార్టీ నేతలు ఈనెల *15*న అయోధ్యను సందర్శిం చనున్నారు.

రాముడి ఉనికినే నిరాకరించారు!

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమ ఆహ్వానాన్ని తిర స్కరించడంపై బీజేపీ స్పందించింది. త్రేతా యుగంలో రావణుడికి జరిగినట్టుగానే వారు కూడా మైండ్ కోల్పోయారని విమర్శిం చింది. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి నలిన్ కోహ్లే మాట్లాడుతూ గత కొన్ని దశా బ్దాలుగా కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమ యంలో అయోధ్యలో రామ మందిర నిర్మా ణానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అలాంటప్పుడు కాంగ్రెస్ ప్రస్తుత నిర్ణయం పెద్దగా ఆశ్చర్యం కలిగించలేదని పేర్కొ న్నారు. రాముడి ఉనికినే కొట్టిపారేస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం గతంలో సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేసిం దని, అయోధ్య సమస్య పరిష్కారం కాకూడ దని, ఆలయం నిర్మాణం కాకూడదని ఆ పార్టీ కోరుకున్నదని ఆరోపించారు.

అయోధ్య రామమందిరంలో ఏర్పాటుచేసేందుకు ఉత్తరప్రదేశ్‌కు చెందిన భక్తులు బహూకరించిన భారీ గంట ఇది. దీని బరువు 2400 కిలోలు.

అనంత విశ్వంలో అదృశ్య శక్తి!

సిడ్నీ: అనంత విశ్వంలో ఎన్నో పాలపుం తలు.. అందులో కోటానుకోట్ల నక్షత్రాలు. ఎంత దూరం ప్రయాణిస్తూ ఉంటే అంత దూరం విశ్వమే. మరి ఈ విశ్వం ఎంతవరకు ఉన్నది? ఏ స్థాయిలో విస్తరిస్తున్నది? అసలు విశ్వం ఎలా ఏర్పడింది? అన్న ప్రశ్నలకు తల పండిన ఖగోళ శాస్త్రవేత్తలు కూడా సమా ధానం కనుగొనలేకపోయారు. ఇప్పటి వరకు విశ్వంలో మన కంటికి కనిపించేదంతా 5 శాతం అని, 25 శాతం కృష్ణపదార్థమని శాస్త్ర వేత్తలు భావిస్తూ వస్తున్నారు. మిగతా 70 శాతం డార్క్ ఎనర్జీ (అదృశ్య శక్తి) వాటానేనని అంచనా వేస్తూ వచ్చారు. ఈ డార్క్ ఎనర్జీ వల్లే విశ్వం విస్తరిస్తున్నదని చెప్పున్నారు. అయితే, డార్క్ ఎనర్జీకి సంబంధించి కచ్చిత మైన లక్షణాలేవీ ఎవరికీ తెలియదు. కానీ, ఆ దిశగా ఆస్ట్రేలియాకు చెందిన ఆస్ట్రేలియన్ నేష నల్ యూనివర్సిటీ ఖగోళ శాస్త్రవేత్తలు, కాస్మా లజిస్టులు పరిశోధనలు చేసి తొలిసారి డార్క్ ఎనర్జీ లక్షణాలను గుర్తించగలిగారు. విశ్వ వ్యాప్తిలో నక్షత్రాల పాత్ర ఎంతో కీలకమని, ఆ నక్షత్రాలు పేలిపోయే సందర్భాలు మరింత వ్యాప్తికి కారణమవుతున్నాయని వెల్లడిం చారు. ఆ నక్షత్రాలే ఇప్పుడు డార్క్ ఎనర్జీ లక్ష ణాలను తెలియజేస్తున్నాయని వివరించారు. మనం ఊహించినదానికన్నా డార్క్ ఎనర్జీ అత్యంత సంక్లిష్టమైనదని పేర్కొన్నారు.

ఆపరేషన్ కమల్

- ఎన్నికల ముందు బీజేపీ ప్లాన్
- 400 స్థానాల్లో గెలుపే లక్ష్యం
- విపక్ష పార్టీ నేతల ఆకర్షణ
- చేరికల కమిటీ చైర్మన్‌గా వినోద్ తావ్డే

న్యూఢిల్లీ: ముచ్చటగా మూడోసారి ఢిల్లీ పీఠంపై పాగా వేసేందుకు బీజేపీ భారీ ప్రణాళికలే వేస్తున్నది. ఈసారి 400 ఎంపీ స్థానాలు కైవసం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్టు తెలుస్తున్నది. ఇందుకోసం ప్రత్యక్షంగా ఎన్నికల్లో పోరాడటంతో పాటు ఇతర పార్టీల నుంచి బలమైన నేత లను తమవైపు తిప్పుకోవాలని నిర్ణయిం చినట్టు సమాచారం. మంగళవారం బీజేపీ అత్యున్నత స్థాయి వ్యూహకర్తల సమా వేశం జరిగింది. ప్రత్యేకంగా ఇతర పార్టీల నుంచి నేతలను ఆకర్షించటంపైనే ఎక్కువ సేపు చర్చించినట్టు తెలిసింది. ఈ సమా వేశం అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శు లందరికీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఏదో ఒక ముఖ్యమైన లక్ష్యాన్ని నిర్దేశిస్తూ పని అప్ప గించారు. ప్రత్యేకంగా చేరికల కమిటీ చైర్మ న్‌గా పార్టీ జనరల్ సెక్రటరీ వినోద్ తావ్ డేను నియమించారు. 'ఇతర పార్టీల్లోని సిట్టింగ్ ఎంపీలు, బలమైన నేతలను బీజే పీలోకి తీసుకొచ్చే సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ చూసుకొంటుంది. నియోజకవ ర్గంలో ఆ నేత బలాన్ని, ఎన్నికల్లో గెలువ గలిగే శక్తిసామర్థ్యాలను బట్టి కమిటీ నిర్ణ యాలు ఉంటాయి' అని బీజేపీ వర్గాలు తెలిపాయి. బీజేపీ అభ్యర్థులు నేరుగా గెలువలేని చోట్ల ఇలాంటి అవకాశాలను చేరికల కమిటీ పరిశీలిస్తుందని వెల్లడిం చాయి. గత ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయిన 160 స్థానాలపై ప్రత్యేకంగా దృష్టి సారిం చాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగానే 400 స్థానాలకుపైగా గెలిచి చరిత్ర సృష్టిం చాలని బలంగా నిర్ణయం తీసుకొన్నట్టు సమాచారం. 1984లో ఒకే ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ రాజీవ్‌గాంధీ నేతృత్వంలో లోక్‌సభలో 400కు పైగా స్థానాలు గెలి చింది. ఇప్పుడు బీజేపీ ఆ రికార్డుపై కన్నే సినట్టు రాజకీయ విశ్లేషకులు భావిస్తు న్నారు. పార్టీ విజన్ డాక్యుమెంట్ తయారీ బాధ్యతలను రాధామోహన్ దాస్ అగర్వాల్‌కు అప్పగించారు. ఎన్ని కల ప్రచార వ్యూహం బాధ్యతలను సునీల్ బన్సల్‌కు అప్పగించారు.



ఫరూక్ అబ్దుల్లాకు ఈడీ నోటీసులు

న్యూఢిల్లీ, జనవరి 10: కేంద్ర దర్యాప్తు సంస్థల హిట్‌లిస్ట్‌లో మరో విపక్ష నేత చేరారు. తాజాగా, నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, ఎంపీ ఫరూక్ అబ్దుల్లాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ *(*ఈడీ*)* సమన్లు జారీ చేసింది. జమ్ముకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌లో జరిగిన అక్రమ ఆర్థిక లావాదేవీల కేసులో గురువారం తమ ముందు హాజరు కావాలంటూ ఈడీ నోటీ సులు పంపింది. *2001* నుంచి *2012* మధ్య జేకేసీఏ అధ్యక్షుడిగా ఉన్న కాలంలో ఫరూక్ అబ్దుల్లా అధికార దుర్వినియోగానికి పాల్పడి నిధులు అక్రమంగా వినియోగించి నట్టు ఈడీ ఆరోపిస్తున్నది. కాగా, ఇప్పటికే ఈడీ నుంచి నోటీసులు అందుకున్న జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌తో పాటు ఫరూక్ అబ్దుల్లా ఇండియా కూటమిలో ముఖ్యనేతలు కావడం గమనార్హం.

నిరుద్యోగ యువభారత్

- గ్రామీణ ప్రాంతాల్లో అధికం
- సీఎంఐఈ గణాంకాలు వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 10: దేశంలో నిరుద్యోగ సమస్య నానాటికీ అధికమవుతున్నది. ముఖ్యంగా 20 నుంచి 34 ఏండ్ల యువతలో నిరుద్యోగ రేటు రోజురోజుకూ పెరుగుతున్నది. నిరుడు జూలై-సెప్టెంబర్ త్రైమాసికం (క్యూ-2) చివరి నాటికి 20 నుంచి 24 ఏండ్ల యువ తలో 43.65 శాతంగా ఉన్న ఈ రేటు అక్టోబ ర్-డిసెంబర్ త్రైమాసికం (క్యూ-3)లో 44.49 శాతానికి పెరిగినట్టు సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎం ఐఈ) తాజా గణాంకాలు వెల్లడించాయి. ఇదే సమయంలో ఈ రేటు 25-29 ఏండ్ల యువ తలో 13.35 శాతం నుంచి 14.33 శాతానికి పెరిగి మూడున్నర ఏండ్ల గరిష్ఠ స్థాయిని తాకి నట్టు, 30-34 ఏండ్ల యువతలో 2.06 శాతం నుంచి 2.49 శాతానికి చేరినట్టు స్పష్టం చేశాయి. పట్టణాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ రేటు అధికంగా పెరగడమే ఇందుకు కారణమని సీఎంఐఈ పేర్కొన్నది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ రేటు 20-24 ఏండ్ల యువతలో 43.79 శాతానికి, 25-29 ఏండ్ల యువతలో 13.06 శాతానికి, 30-34 ఏండ్ల యువతలో 2.24 శాతానికి పెరిగినట్టు తెలి పింది. దీనికి భిన్నంగా పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగ రేటు మెరుగుపడినట్టు వెల్లడిం చింది. ముఖ్యంగా 20-24 ఏండ్ల యువ తలో ఈ రేటు 47.61 శాతం నుంచి 45.98 శాతానికి, 30-34 ఏండ్ల యువతలో 3.29 శాతం నుంచి 3.04 శాతానికి తగ్గిందని, 25-29 ఏండ్ల యువతలో మాత్రం ఈ రేటు 15.61 శాతం నుంచి 16.54 శాతానికి పెరి గిందని వివరించింది.